# కృష్ణమోహన్ కథా స్రవంతి

భాగం - 3



డా॥ ధవులూరి శ్రీకృష్ణ మోహనరావు



డా॥ దవులూరి శ్రీకృష్ణ మోహన రావు, శ్రీమతి రత్నావతి



శ్రీ దవులూరి విజయ శ్రీనివాస్, శ్రీమతి శాంతి, సింధుజ, సంజిత్

# కృష్ణ మోహన్ కథాస్రవంతి

**(భాగం - 3)**

**డా॥ దవులూరి శ్రీకృష్ణ మోహనరావు**

**కృష్ణమోహన్ కథాస్రవంతి (భాగం -3)**

**KRISHNA MOHAN KATHA SRAVANTHI (PART -3)**

## డా॥ దవులూరి శ్రీకృష్ణమోహనరావు

**Dr. DAVULURI SRI KRISHNA MOHANA RAO**

**Stories compiled from:**

ద్రాక్షారం కథలు

తూగోజి కథలు

కోనసీమ కథలు

తూర్పు గోదావరి కథలు

బ్రహ్మదేవుడు మగాడే


తొలి ముద్రణ : నవంబర్ 2012

ధర : రు. 70

ప్రతులకు : EBOOK : www.kinige.com



హక్కులు : డా॥ దవులూరి శ్రీకృష్ణమోహనరావు



1-98/6/ఎ/66, అరుణోదయ కాలనీ

మాదాపూర్, హైదరాబాద్ - 500 081.

ఫోన్సు : 040 - 40206844

9949959484

# కృష్ణమోహనీయం

**డా. గోదశి గంగరాజు, ఎం.డి.**

సైకియాట్రిస్టు, అమలాపురం

నాకత్యంత ఆప్తులు డాక్టర్ కృష్ణమోహన్ గారి కథాస్రవంతిని సమీక్షించటం ఒక మధురానుభూతి.

ఆయన ఒక పీఠికలో రాసుకొన్నట్లు అవి నీతి కథలు కావు, అవినీతి కథలూ కావు, అవి నేటి రీతి కథలు, నేతి కథలు.

ఆయన మొదటి కథా సంపుటి ద్రాక్షారం కథల్లోని సహజ సంఘటనలు, సజీవ పాత్రలతో మమేకమై వాటి మధ్య తిరుగాడిన అనుభూతి పొందుతాం. రెండో సంపుటి తూగోజి కథలు వైవిధ్యభరితమైన విస్తారమైన తూగోజిలోని వివిధ ప్రాంతాల సంస్కృతిని సాక్షాత్కరింపచేస్తాయి. మూడవది కోనసీమ కథలు. ఆ ప్రాంతం అందచందాల్ని వర్గ రాజకీయాల్ని కళ్ళకు కడతాయి. నాల్గవది అయిదవది అయిన తూర్పుగోదావరికథలు, బ్రహ్మదేవుడూ మగాడే కథా సంపుటాలు జిల్లాలోని మారుమూల ప్రాంతాల్ని పరిచయం చేస్తాయి.

ఆయన కథనంలో వాడిన నుడికారం సంభాషణల్లో ఉపయోగించిన తూగోజి మాండలికం హృద్యంగా ఉన్నాయి. వస్తు వైవిధ్యం కథలకు వన్నె తెచ్చింది. స్థానికత వలన భావ సాంద్రత, ప్రామాణికత పెరిగింది. వైద్య వృత్తిలోని విశేషానుభవంతో ఆ రంగంపై సాధికారంగా రాయగలిగారు. రాసినట్లు కాకుండా చెప్పినట్లు కథనం సాగించే కళ ఆయనకబ్బింది.

శృంగారం, హాస్యం, కొంటెదనం, ఆయన రచనా శైలికో విలక్షణతనిచ్చింది. పైకి హాస్య రచనలా కన్పడినా, సామాజిక అధ్యయనం, వ్యక్తిత్వ విశ్లేషణా కొట్టొచ్చినట్లు కన్పడుతుంది.

ఇక యీ కథా సంకలనం విషయానికొస్తే – ఇందులో పొదుపులో ముదురులైన కోమట్లు, తమదికొద్ది శాతమైనా సామర్థ్యంతో ఆర్థికరంగాన్ని శాసిస్తున్న కమ్మవారు, సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేసే క్షత్రియులు, నిర్లక్ష్యంగా ఆస్తులు కరగబెట్టేసుకొన్న సాహేబ్‌లు, హిపోక్రిసీలో బ్రతికే వైద్యరంగంలో కూడ గమ్యం నిర్దేశించుకొని ముందుకు సాగే డాక్టర్లు, హంగు చేసి భంగపడే పెదకాపులు లాటి అనేక మందున్నారు.

భార్య గతించి మంచానపడ్డ వృద్ధుని మానసిక స్థితిని అర్థాంగిలో ఆర్ద్రంగా చిత్రీకరించారు. ఎవరి మనసుకైనా మకిలి అంటక పోదని దానిని సకాలంలో వదిలించుకొన్న మనిషే ముత్యం కాగలడని, నలుగురినీ కలుపుకుపోకపోతే చివర మోయటానికీ నల్గురే కరువవుతారనే సందేశాన్ని స్పష్టం చేసారు. మత ఛాందసం సృష్టించే విధ్వంసానికి స్వపరబేధముండదని జిహాద్‌లో వివరించారు.

తనదైన కథనాశిల్పంతో అనతికాలంలో పాఠకలోకాన్ని ఆకట్టుకొన్న నా మిత్రుని శక్తి ద్విగుణీకృతం కావాలని ఆకాంక్షిస్తున్నాను.

# కథాక్రమం


| | | |
|---|---|---|
| 1. | కోమట్ల కోర్టు కేసు | 1 |
| 2. | దొడ్డంపేట సొదరిగారు | 5 |
| 3. | ఆఘా సాహేబ్ గారు | 14 |
| 4. | బద్ధక్రాజు | 19 |
| 5. | గమ్యం | 25 |
| 6. | మకిలి కడిగిన ముత్యం | 33 |
| 7. | తొండ | 41 |
| 8. | డామిట్ కథ అడ్డం తిరిగింది | 52 |
| 9. | అఘోరా నందవనం | 61 |
| 10. | సీతారామ కళ్యాణం | 70 |
| 11. | హిపోక్రసి | 80 |
| 12. | జిహాద్ | 89 |
| 13. | అగ్నివృత్తం | 96 |
| 14. | భూమి బంగారం | 102 |
| 15. | హింగుదారుడు | 109 |
| 16. | ఆ నల్గురినా చూస్కో | 117 |
| 17. | ఇదేం జబ్బు? | 124 |
| 18. | రాజావారి వానప్రస్థాశ్రమం | 127 |
| 19. | అర్ధాంగి | 132 |
| 20. | ఉత్తరం రాసిపెట్టాలంటే | 137 |

కృష్ణమోహన్ కథాస్రవంతి *(భాగం - 3)*

# 1. కోమట్ల కోర్టు కేసు

ద్రాక్షారంలో పసుమర్తోరిలాటి పెద్ద కుటుంబాలోళ్ళున్నా, చిల్లర జంగీడి కోమట్లూ ఉన్నారు.

ప్రాచీన దేవాలయం ఉన్న ఊరు కనుక, వందలకొలది సంవత్సరాలుగా వారం సంత జరుగుతున్నది కనుక కోమట్లుకు, భోగంలకు ద్రాక్షారంలో సంఖ్యకు లోటులేదు. భోగంలు చదువుకొని, సంస్కారమేర్పరచుకొని మంచి వృత్తులలో స్థిరపడు తుంటే మిగతా కులాలవాళ్ళు, భోగంల స్థానం భర్తీ చేస్తున్నారు.

మా పెద్దలు ఆస్తులివ్వక్కరలేదు. జంగిడీయిస్తే చాలు ఏ జంతికలన్నా అమ్మేసుకు బ్రతికేస్తామనే ధైర్యం కోమట్లది.

పెద్ద షావుకార్ల కయితే యిబ్బందేలేదు. వ్యాపారం చేస్తూ ఆ డబ్బు మరిక్కడో చేరుస్తూ, యీ వ్యాపారానికి ఐపి పెట్టేసి, అప్పులొగ్గొట్టి, దాచిన డబ్బుతో మరో వ్యాపారం ఏ కొడుకుపేరు మీదో ప్రారంభించటం, ఎన్నిసార్లు ఐపి పెడితే అంత గొప్పోడన్నమాట.

కారుమూరి వీరమ్మగారిదో చిన్న కుటుంబం. భర్త యిద్దరాడపిల్లలు పుట్టిన తర్వాత ధనుర్వాతం వచ్చి చచ్చిపోయాడు. అతను పాత యినుము, చిత్తు కాగితాల వ్యాపారం చేసేవాడు.

అతను పోయాక వీరమ్మగారు ఆ కొట్టు కొన్నాళ్ళు నడిపి యిద్దరు కూతుళ్ళకు చెరో ఎకరం కట్నం యిచ్చి పెళ్ళిచేసేసారు.

మగదక్షత లేకుండా ఆ వ్యాపారం చేయటం కష్టమని కొట్టుమూసేసి గుడ్‌విల్‌గాను ఆ స్థలానికి 30 వేల రూపాయలు సంపాదించి, వాటితో మూడెకరాలు కొని, కౌలుకిచ్చేసి ఆ కౌలు గింజలతో ఆ కూతురింట్లో కొన్నోళ్ళు, ఈ కూతురింట్లో కొన్నాళ్ళు గడిపేసేది. ఆవిడ నిశాని.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1303**

* * *

**Read other books of Dr. D. Srikrishna Mohana Rao @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Dr.+Davuluri+Srikrishna+Mohana+Rao&id=435**